

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 20 అక్టోబర్ 2026

"విజయదశమి శుభాకాంక్షలు"



'ఆదర్శ కుటుంబం' నుంచి

రెండో పాట 'మాలా' విడుదల

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం' నుంచి సంగీత సందడి కొనసాగుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి పాటకు కొనసాగింపుగా, చిత్రంలోని రెండో గీతం 'మాలా' ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమన్ ఎస్ స్వరపరిచిన ఈ పాట వైవిధ్యమైన సంగీతంతో, రంగులమయమైన దృశ్యాలతో, ఉత్సాహభరితమైన నృత్యాలతో ఆకట్టుకుంటోంది.

ఈ పాటలో విక్టరీ వెంకటేష్, నివేదా పేతురాజ్ తమదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో సందడి చేశారు. వీరిద్దరి కెమిస్ట్రీ, హుషారైన స్టెప్పులు, ఉత్సాహభరితమైన అభినయం పాటకు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





దసరా పర్వదిన సందర్భంగా
నేడు మా కార్యాలయానికి సెలవు
కావున రేపటి సంచిక వెలువడదు
పునఃదర్శనం తిరిగి గురువారం(22-10-2026)
-ఎడిటర్

"ఆలోచన"

చిత్రం సెన్సార్ పూర్తి

త్వరలో విడుదల !!!

పి.ఎస్.జె ఫిలిమ్స్ కో బ్యానర్ లో ప్రదీప్ కుమార్, శ్రీనివాస్ గుండబోయిన నిర్మించిన చిత్రం "ఆలోచన". సీనియర్ నటులు స్వర్గీయ జి.వి.నారాయణ రావు, ప్రసాద్ బాబు, నరసింహరాజు, రాజన్ హరి , మహర్షి రాఘవ, జయలలిత, బెన్నీ సుధాకర్, జెన్నీ, సుజనా రెడ్డి, మాధవి, అనుపమ స్వాతి, జస్సి అద్వైక, హసిత, ప్రసాద్ రామ్,నరేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సురేందర్ చాచా కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం వహించారు. ఇటీవల ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను పద్మశ్రీ మురళి మోహన్ గారు విడుదల చేశారు, "ఆలోచన" టీజర్ ను ప్రముఖ రచయిత విజయేశీద్ర ప్రసాద్ గారు విడుదల చేశారు, "భజేగోవిందం" పాటను శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి వారు విడుదల చేశారు అలాగే "అమ్మ" సాంగ్ ను అక్కినేని అమల విడుదల చేశారు.



"భగవంతుడు"

మూవీ సెకండ్ సింగిల్

'ఓ యెల్లమ్మ' రిలీజ్



యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా నటిస్తున్న తాజా చిత్రం "భగవంతుడు". ఈ సినిమాలో కన్నడ నటుడు రిషి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రవి పనస ఫిలిం కార్పొరేషన్ (పనస మీడియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మాత రవి కుమార్ పనస నిర్మిస్తున్నారు. విద్యా శ్రీ పనస సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాతో జి.జి. విహారి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న "భగవంతుడు" సినిమా త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది.

మెగా స్టార్ చిరంజీవి

'రౌడీ అల్లుడు'

35 ఇయర్స్ సెలెబ్రేషన్స్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 'రౌడీ అల్లుడు' చిత్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. తెలుగు సినిమా చరిత్రలోనే చిరస్మరణీయమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించిన సంగతి తెలిసిందే. 'రౌడీ అల్లుడు' 35 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా గీతా ఆర్ట్స్ సంస్థలో ప్రత్యేకంగా వేడుకల్ని నిర్వహించారు.

1991లో విడుదలైన 'రౌడీ అల్లుడు' చిరంజీవి కామెడీ టైమింగ్, స్టైల్, స్వాగ్, డ్యాన్స్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఆయన ద్విపాత్రాభినయం, చిత్రంలోని ఆసక్తికరమైన కథనం, గుర్తుండిపోయే సంగీతం కలసి 'రౌడీ అల్లుడు' ప్రేక్షకుల అభిమాన చిత్రంగా నిలిచిపోయింది.

'జయమ్ము నిశ్చయమ్మురా - సీజన్ 2'



సినిమా ప్రమోషన్లకే పరిమితం కాకుండా.. సెలబ్రిటీల జీవితాల్లోని స్నేహాలు, కష్టాలు, వ్యక్తిగత అనుభవాలను తెలుసుకున్నప్పుడే వారి సంభాషణలు ప్రేక్షకులకు మరింత గుర్తుండిపోతాయి. అలాంటి ఆసక్తికరమైన విశేషాలను ఆవిష్కరిస్తోంది 'జయమ్ము నిశ్చయమ్మురా విత్ జగపతి' రెండో సీజన్. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ జీ తెలుగు టాక్ షోలో తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొంటున్నారు. సరదా సంభాషణలు, పాత జ్ఞాపకాలు, మనసులోని మాటలు, అనుకోకుండా పంచుకునే హాస్య సంఘటనలతో ఈ షో ఆహ్లాదకరంగా ఆకట్టుకుంటుంది.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 20 అక్టోబర్ 2026

PAVANTEJA FILMS

దసరాశుభాకాంక్షలతో త్వరలో!

JYOTHI NALLAMOTHU
Presents

ఈ చిత్రంలోని పాటలు

PT FILMS

PT Films

You Tube Channel ద్వారా వినండి



నేను నాలుగు

Story-Screenplay-Lyrics
Producer & Director
N.N.R CHOWDARY

Dilogues-Co-Director : Mendem Sridhar, Dop : Srinivasa Chary.S
Music : M.L.Raja,Art : Nani [Pandu] , Editor :Veeranki Krishna
Fight master: Toofan, Choreographer: Kapil Background score : C.N.Aditya,P.ro : Babunayak

MEDIA PARTNERS

NNR tv9
YOUTUBE CHANNEL

Publicity Designer
Moorthy Poster Designs

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 20 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 20 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /మంగళవారం 20 అక్టోబర్ 2026

జయహో రామానుజ' చిత్రం దసరా స్పెషల్ ఇంటర్వ్యూ

అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'జయహో రామానుజ'



దసరా పండుగ ప్రత్యేక సందర్భంగా 'జయహో రామానుజ' చిత్రానికి సంబంధించిన ప్రత్యేక కామన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో సినిమా విశేషాలు, చిత్ర కథాంశం, నటీనటుల అనుభవాలు, చిత్ర నిర్మాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

దసరా స్పెషల్‌గా రూపొందించిన ఈ ఇంటర్వ్యూ ద్వారా ప్రేక్షకులకు సినిమా గురించి మరిన్ని ఆసక్తికర విషయాలు తెలియనున్నాయి. 'జయహో రామానుజ' చిత్రం అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 24 తేదీ థియేటర్లలో 'జయహో రామానుజ' చిత్రం విడుదల కానుంది.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 20 అక్టోబర్ 2026



డబ్బింగ్ పనుల్లో 'మ్యాజిక్ మూవ్ మెంట్స్' చిత్ర బృందం!

మిస్టరీ, థ్రిల్లర్, క్రైమ్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి

విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న చిత్రం 'మ్యాజిక్ మూవ్ మెంట్స్' ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసింది.

తల్లాడ సాయి కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మిస్టరీ, థ్రిల్లర్, క్రైమ్ ఁ కామెడీ అంశాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించనుంది. ఉత్కంఠభరితమైన కథనం, ఆసక్తికరమైన మలుపులతో రూపొందుతున్న ఈ సినిమా కోసం చిత్ర బృందం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోంది. ప్రస్తుతం డబ్బింగ్ పనులు కొనసాగుతుండగా, తదుపరి సాంకేతిక కార్యక్రమాలను పూర్తి చేసి సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించేందుకు టీమ్ సన్నాహాలు చేస్తోంది.

ఈ చిత్రంలో తల్లాడ సాయి కృష్ణ, ఏకదంతాయ శ్రీ, వాసు ఇంటూరి, 30 ఇయర్స్ పృథ్వీ, సీనియర్ నటి శ్రీలక్ష్మి, జబర్దస్త్ జీవన్, కిషోర్ దాస్, అకెల్లా, జబర్దస్త్ అప్పారావు, వినోద్ నువ్వుల, గడ్డం నవీన్, చంద్ర సుబ్బగారి, వెంకట్ దుగ్గిరెడ్డి, స్వప్న చౌదరి అమ్మినేని, తల్లాడ వెంకన్న, అనూ, భాను, శోభన్ భోగరాజు, పృథ్వీ రాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

సాంకేతిక బృందం విషయానికి వస్తే.. ఈ చిత్రానికి తల్లాడ సాయి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా, తల్లాడ శ్రీనివాస్ నిర్మాతగా, వెంకట్ దుగ్గిరెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సతీష్ కొట్టంగి, జీవన్ కుమార్ కందుల, ప్రణయ్ రాజ్ వంగరి, సతీష్ రెడ్డి మాసం, శ్రవణ్ కుమార్ వందనపు, ఉదయ్ ఎర్రగొగు, శివ రాథోడ్, అశోక్ నిమ్మల తదితరులు చిత్ర నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నారు. అలాగే మోహన్ కృష్ణ, రోహిత్ దత్త, ఎస్ఎఫ్ఎక్స్ వెంకట్, ఎస్ఎస్ వెంకటేష్, జియో తదితరులు సాంకేతిక విభాగాల్లో తమ సహకారం అందిస్తున్నారు.

శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫిల్మ్స్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ చిత్రాన్ని కె. దశరథ్ సమర్పిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న డబ్బింగ్ కార్యక్రమాలతో సినిమా నిర్మాణానంతర పనులు మరింత వేగం పుంజుకున్నాయి.



మిస్టరీ, థ్రిల్లర్, క్రైమ్ ఁ కామెడీ అంశాలతో రూపొందుతున్న 'మ్యాజిక్ మూవ్ మెంట్స్' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్‌ను వెల్లడించనున్నారు.